Pending


रजिस्ट्री सं डी—२२१
Registered No. D-221
రిజిస్ట్రీ సంఖ్య డి—221

मूल्य रु 5.00 पैसे
[Price Rs. 5.00 Paise.
మూల్యము : రూ. 5.00 పైసలు

# भारत का राजपत्र
# The Gazette of India
# భారత రాజపత్రము

असाधारण
EXTRAORDINARY
అసాధారణ

भाग XVI अनुभाग 1
Part XVI Section 1
భాగము XVI అనుభాగము 1

प्राधिकार से प्रकाशित
PUBLISHED BY AUTHORITY
ప్రాధికారము ద్వారా ప్రచురింపబడినది

| | | | | |
|---|---|---|---|---|
| सं १ | नई दिल्ली | सोमवार | ११ अक्तुबर/ १५ बाद्रपद | खण्ड १७ |
| No. 1 | New Delhi | Monday | 11 October, 2010/15 Badrapad | Vol. 17 |
| సంఖ్య 1 | న్యూఢిల్లీ | సోమవారము | 11 అక్టోబర్, 2010/15 భాద్రపద | సంపుటము 17 |


## MINISTRY OF LAW AND JUSTICE
## (LEGISLATIVE DEPARTMENT)

New Delhi, 7th June, 2010/Chaitra, 1932 Vikruthi.

The Translation in Telugu of the following Acts namely:-

(1) The Anti-Apartheid (United Nations Convention) Act, 1981 [Act No. 48 of 1981] (2) The Anti-Hijacking Act, 1982 [Act No. 65 of 1982] (3) The Protection of Human Rights Act, 1993 [Act No. 10 of 1994] (4) The Coastal Aquaculture Authority Act, 2005 [Act No. 24 of 2005] (5) The Protection of Women from Domestic Violence Act, 2005 [Act No. 43 of 2005] and (6) The Scheduled Tribes and Other Traditional Forest Dwellers (Recognition of Forest Rights) Act, 2006 [Act No. 2 of 2007] are hereby published under the authority of the President and shall be deemed to be the Authoritative Texts thereof in Telugu under Clause (a) of Section 2 of the Authoritative Texts (Central Laws) Act, 1973 (Act 50 of 1973).

F-1

## శాసన మరియు న్యాయపాలన మంత్రిత్వ శాఖ

## (శాసన నిర్మాణ విభాగము)

ఈ క్రింది చట్టములు, అనగా,

(1) వర్ణ వివక్ష వ్యతిరేక (ఐక్య రాజ్యసమితి ఒడంబడిక) చట్టము, 1981(1981లోని 48వ చట్టము) (2) విమాన అపహరణ వ్యతిరేక చట్టము, 1982 (1982లోని 65వ చట్టము) (3) మానవ హక్కుల రక్షణ చట్టము, 1993 (1994లోని 10వ చట్టము) (4) సముద్ర తీర నీటి ప్రాణుల పెంపకపు ప్రాధికార చట్టము, 2005 (2005లోని 24వ చట్టము) (5) గృహహింస నుండి మహిళల రక్షణ చట్టము, 2005 (2005లోని 43వ చట్టము) మరియు (6) అనుసూచిత జనజాతుల మరియు ఇతర పరంపరానుగత అటవీ నివాసితుల (అటవీ హక్కుల గుర్తింపు) చట్టము, 2006 (2007లోని 2వ చట్టము)ల యొక్క తెలుగు అనువాదములను రాష్ట్రపతి ప్రాధికారము క్రింద ఇందుమూలముగా ప్రచురించడమైనది. ఆ చట్టములకు గల ఈ అనువాదములను ప్రాధికృత పాఠముల (కేంద్ర శాసనముల) చట్టము 1973 (1973లోని 50వ చట్టము) యొక్క 2వ పరిచ్ఛేదములోని ఖండము (ఏ) క్రింద, ప్రాధికృత తెలుగు పాఠములైనట్లు భావించవలెను.

# సముద్ర తీర నీటి ప్రాణుల పెంపకపు ప్రాధికార చట్టము, 2005

(2005 లోని 24 వది)

[2005 జూన్, 23 వ తేది]

సముద్ర తీర ప్రాంతములలో నీటి ప్రాణుల పెంపకమునకు సంబంధించిన కార్యకలాపాలు క్రమబద్ధీకరించుట కొరకు ఒక సముద్ర తీర నీటి ప్రాణుల పెంపకపు ప్రాధికారమును స్థాపించుట కొరకు మరియు దానికి సంబందించిన లేక అనుషంగికమైన విషయములను నిబంధించుట కొరకైన చట్టము.

భారత గణ రాజ్యము యాభై ఆరవ సంవత్సరములో పార్లమెంటు ఈ క్రింది విధముగా శాసనము చేసినది:-

## అధ్యాయము - 1

## ప్రారంభిక

సంగ్రహనామము, ప్రారంభము.

1.(1) ఈ చట్టమును సముద్ర తీర నీటి ప్రాణుల పెంపకపు (అక్వాకల్చర్) ప్రాధికార చట్టము, 2005 అని పేర్కొన వచ్చును.

(2) ఈ చట్టపు 27వ పరిచ్ఛేదము యొక్క నిబంధనలు వెంటనే అమలులోనికి వచ్చును మరియు మిగిలిన నిబంధనలు, కేంద్ర ప్రభుత్వము, అధిసూచన ద్వారా అధికారిక రాజపత్రములో నియతము చేయునట్టి తేదీ నుండి అమలులోనికి వచ్చును.

నిర్వచనములు.

2.(1) ఈ చట్టములో సందర్భమునుబట్టి అర్థము వేరు విధముగానున్ననే తప్ప,-

(ఎ) "ప్రాధికారము" అనగా 4వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1)క్రింద స్థాపించబడిన సముద్ర తీర నీటి ప్రాణుల పెంపకపు ప్రాధికారము అని అర్థము;

(బి) "ఛైర్-పర్సన్" అనగా ప్రాధికారము యొక్క ఛైర్-పర్సన్ అని అర్థము;

(సి) "సముద్రతీర నీటి ప్రాణుల పెంపకము" అనగా ఉప్పునీరు లేక సముద్రపు నీటి కయ్యలలో నుండు ఉప్పునీటి రొయ్యపిల్లలు, రొయ్యలు, చేపలు లేక ఏవేని ఇతర జలచర జీవులను సముద్ర తీర ప్రాంతములలోగల కొలనులు, మడుగులు, కుంటలు లేక జలాశయాలు, నీరు నిలిచిఉండే ప్రాంతాలలో నియంత్రించబడిన పరిస్థితుల క్రింద సాగుచేయడం అని అర్థము, అయితే ఇందులో మంచినీటిలో జరిగే నీటి ప్రాణుల పెంపకము చేరియుండదు;

(డి) "సముద్ర తీర ప్రాంతము" అనగా 1991 లోని ఫిబ్రవరి 19వ తేదీ నెం. ఎస్. ఓ.114 (ఈ) గల పర్యావరణ, అడవుల (పర్యావరణ, అడవుల మరియు వన్యప్రాణుల విభాగము) మంత్రిత్వ శాఖలో భారత ప్రభుత్వము

యొక్క అధిసూచనలో తత్సమయమున సముద్రతీర క్రమబద్ధీకరణ మండలముగా ప్రఖ్యానించబడిన ప్రాంతము అని అర్థము మరియు ఇందులో కేంద్ర ప్రభుత్వము అధికారిక రాజపత్రములో అధిసూచన ద్వారా నిర్దిష్టపరచునట్టి ఇతర ప్రాంతము చేరియుండును.

(ఇ) "సభ్యుడు" అనగా 4వ పరిచ్ఛేదపు ఉప పరిచ్ఛేదము (3) క్రింద నియమించబడిన ప్రాధికారము యొక్క సభ్యుడు అని అర్థము మరియు ఇందులో ఛైర్ పర్సన్ మరియు సభ్య-కార్యదర్శి చేరి యుందురు;

(ఎఫ్) "విహితపరచిన" అనగా ఈచట్టము క్రింద చేయబడిన నియమముల ద్వారా విహితపరచిన అని అర్థము;

(జి) "వినియమములు" అనగా ఈ చట్టము క్రింద ప్రాధికారముచే చేయబడిన వినియమములు అని అర్థము;

(2) ఇందులో వాడబడి మరియు నిర్వచించబడని అయితే పర్యావరణ (సంరక్షణ) చట్టము, 1986లో నిర్వచింపబడిన పదములు మరియు పదబంధములు వాటికి ఆ చట్టములో వరుసగా ఇవ్వబడిన అర్థములనే కలిగియుండును.

1986లోని 29వది

## అధ్యాయము - 2

## కేంద్ర ప్రభుత్వ సాధారణ అధికారములు

పర్యావరణ సంరక్షణకై చర్యలు తీసుకొనుటకు కేంద్ర ప్రభుత్వము నకు అధికారములు.

3. కేంద్ర ప్రభుత్వము, సముద్ర తీర పర్యావరణకు, సముద్ర తీర నీటి ప్రాణుల పెంపకము వలన ఏదేని హాని కలుగకుండాచూచుటకు, మార్గదర్శకములను విహితపరచుట ద్వారా, సముద్రతీర నీటి ప్రాణుల పెంపకమును క్రమబద్ధీకరించుట కొరకు అవసరమని లేక ఉపయుక్తమని భావించునట్టి అన్ని చర్యలను తీసుకొన వలెను మరియు అట్టి మార్గదర్శక-ములలోనున్న బాధ్యతాయుత సముద్రతీర నీటి ప్రాణుల పెంపక భావనను, సముద్రతీర ప్రాంతములో నివసించు వివిధ వర్గాల ప్రజల యొక్క జీవనోపాధిని రక్షించుట కొరకు సముద్ర తీర నీటిప్రాణుల పెంపక కార్యకలాపములను క్రమబద్ధీకరించుటలో, పాటించవలెను.

## అధ్యాయము - 3

## సముద్ర తీర నీటి ప్రాణుల పెంపకపు ప్రాధికారము

ప్రాధికార స్థాపన మరియు ఛైర్ పర్సన్ మరియు సభ్యుల నియామకము.

4.(1) కేంద్రప్రభుత్వము, అధిసూచన ద్వారా అధికారిక రాజపత్రములో, ఈ విషయములో నియతము చేయునట్టి తేదీ నుండి అమలులోనికి వచ్చునట్లు, ఈ చట్టము యొక్క ప్రయోజనాల నిమిత్తము సముద్ర తీర నీటి ప్రాణుల పెంపకపు ప్రాధికారిగా పిలువబడు ఒక ప్రాధికారమును స్థాపించవలెను.

(2) ప్రాధికారము యొక్క ప్రధాన కార్యాలయము, కేంద్ర ప్రభుత్వము నిర్ణయించునట్టి స్థలములోనుండవలెను.

(3) ప్రాధికారము, కేంద్ర ప్రభుత్వముచే నియమించబడు ఈ క్రింది సభ్యులతో కూడియుండవలెను, వారెవరనగా, -

(ఎ) ఛైర్ పర్సన్, అతడు ఉన్నత న్యాయస్థాన న్యాయాధీశుడై ఉండవలెను లేదా ఉండియుండవలెను;

(బి) ఒక సభ్యుడు, అతడు సముద్రతీర నీటి ప్రాణుల పెంపకపు రంగములో నిపుణుడైయుండవలెను;

(సి) ఒక సభ్యుడు, అతడు కేంద్రప్రభుత్వము యొక్క సాగర అభివృద్ధి విభాగముచే నామనిర్ధేశము చేయబడి, సముద్ర తీర జీవపర్యావరణ రంగములో నిపుణుడై యుండవలెను;

(డి) ఒక సభ్యుడు, అతడు కేంద్రప్రభుత్వములోని పర్యావరణ మరియు అడవుల మంత్రిత్వశాఖచే నామనిర్ధేశము చేయబడి పర్యావరణ సంరక్షణ లేక కాలుష్య నియంత్రణ రంగములో నిపుణుడై ఉండవలెను;

(ఇ) కేంద్ర ప్రభుత్వము యొక్క వ్యవసాయ మంత్రిత్వశాఖకు ప్రాతినిధ్యము వహించు ఒక సభ్యుడు;

(ఎఫ్) కేంద్ర ప్రభుత్వము యొక్క వాణిజ్య మంత్రిత్వశాఖకు ప్రాతినిధ్యము వహించు ఒక సభ్యుడు;

(జి) రొటేషను పద్ధతిపై సముద్రతీర రాజ్యములకు ప్రాతినిధ్యము వహించు నలుగురు సభ్యులు;

(హెచ్) ఒక సభ్య- కార్యదర్శి

(4) ఛైర్ పర్సన్ మరియు ప్రతి ఇతర సభ్యుని పదవి కాలావధి మూడు సంవత్సరములుగా ఉండవలెను.

(5) సభ్యులకు చెల్లించదగు జీతభత్యములు మరియు ఇతర సేవా షరతులు మరియు నిబంధనలు విహితపరచబడునట్లుండవలెను.

సభ్యుడిగా నియామకమునకు నిరర్హతలు.

5. ఒక వ్యక్తి, ఆయన, -

(ఎ) కేంద్రప్రభుత్వ అభిప్రాయములో నీతిబాహ్యతతో కూడియున్న అపరాధము-నకుగాను దోషస్థాపన చేయిబడి, కారావాసమునకు గురియైన యెడల; లేక

(బి) అనున్ముక్త దివాలాదారు అయిన యెడల; లేక

(సి) మానసిక అస్వస్థతకు గురియై అట్లని సమర్థ న్యాయస్థానముచే ప్రఖ్యానింపబడిన యెడల; లేదా

F-12

(డి) ప్రభుత్వము లేక ప్రభుత్వ స్వామిత్వము లేక నియంత్రణలోనున్న కార్పొరేషను యొక్క సర్వీసు నుండి తీసివేయబడిన యెడల లేక తొలగించబడిన యెడల; లేక

(ఇ) కేంద్ర ప్రభుత్వ అభిప్రాయములో, సభ్యుడిగా కృత్యములను, అతను నిర్వర్తించుటకు ప్రాధికారము యొక్కఅట్టి ఆర్థిక లేక ఇతర హితమునకు భంగము కలుగు అవకాశమున్న యెడల,-

సభ్యునిగా నియమింపబడుటకు నిరర్హుడగును.

పునర్నియామక మునకు సభ్యుని అర్హత.

6. 4 వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (5) కు లోబడి, సభ్యుడిగా పదవి నుండి విరమించు ఎవరేని వ్యక్తి, వరుసగా రెండు కాలావధులకు మించకుండా అట్టి సభ్యుడిగా పునర్నియామకమునకు అర్హుడగును.

ప్రాధికారము యొక్క సమావేశములు.

7.(1) ప్రాధికారము అట్టి సమయములందు మరియు స్థలములందు సమావేశము కావలెను మరియు వినియమములచే నిర్థిష్టపరచబడినట్లుగా తన సమావేశములలో (కోరముతోసహా) కార్యకలాపముల నిర్వహణకు అట్టి ప్రక్రియకు సంబంధించిన నియమము-లను పాటించవలెను.

(2) ఏవేని కారణముల వలన ఛైర్ పర్సన్, ప్రాధికారము యొక్క ఏదేని సమావేశమునకు హాజరుకాలేని యెడల, ఆ సమావేశములో పాల్గొన్న సభ్యులచే ఎన్నుకొనబడిన ఎవరేని ఇతర సభ్యుడు, ఆ సమావేశమునకు అధ్యక్షత వహించ వలెను.

(3) ప్రాధికారము యొక్క ఏదేని సమావేశము సమక్షమునకువచ్చు అన్ని ప్రశ్నలు ఆ సమావేశములో పాల్గొని, ఓటింగు చేయు సభ్యుల మెజారిటీ ఓట్లచే నిర్ణయింపబడును మరియు ఓట్లు సమానముగా వచ్చిన సందర్భములో, ఛైర్ పర్సన్ లేక అతని గైరుహాజరులో ఆసమావేశమునకు అధ్యక్షత వహించు వ్యక్తి, రెండవ లేక నిర్ణాయక ఓటును కలిగియుండి, వినియోగించవలెను.

ప్రాధికారములోని ఖాళీ వలన ప్రొసీడింగును శాసనమాన్యత పొందకుండపోవుట.

8. ప్రాధికారము యొక్క ఏ చర్య లేక ప్రొసీడింగు గాని, --

(ఎ) ప్రాధికారము సంఘటితము చేయుటలో ఏదేని లోపము లేక ఏదేని ఖాళీ ఉన్నదను; లేక

(బి) ప్రాధికారము సభ్యుడిగా వ్యవహరించు వ్యక్తి నియామకములో ఏదేని లోపమున్నదను; లేక

(సి) కేసు యోగ్యతలపై ప్రభావితముకానట్టి ప్రాధికారముచే అనుకూలానుసరణ చేయబడిన ప్రక్రియలో ఏదేని క్రమరాహిత్యము, ఉన్నదను,-

కారణముపై మాత్రమే శాసనమాన్యము కానిది కారాదు.

ప్రాధికారము యొక్క అధికారులు, సలహాదారులు మరియు ఇతర ఉద్యోగుల నియామకము.

9.(1) ప్రాధికారము, తన కృత్యములను నిర్వర్తించు ప్రయోజనముల నిమిత్తము, వినియమముల ద్వారా నిర్దిష్టపరచబడు షరతులు మరియు నిబంధనలపై తాను, అవసరమని భావించునట్టి, సంఖ్యలో అధికారులను మరియు ఇతర ఉద్యోగులను నియమించుకొనవచ్చును.

(2) ప్రాధికారము, ఆయా సమయములందు, వినియమముల ద్వారా నిర్దిష్టపరచబడునట్టి, షరతులు మరియు నిబంధనలపై,

తాను అవసరమని భావించునట్టి ఎవరేని వ్యక్తిని సలహాదారు లేక సంప్రదింపుదారుగా నియామకము చేయవచ్చును.

ప్రాధికారము యొక్క ఉత్తరువులు మరియు ఇతర పత్రముల అధిప్రమాణీకరణ.

10. ప్రాధికారము అన్ని ఉత్తరువులు, నిర్ణయములు మరియు ఇతర పత్రములు, ఛైర్ పర్సన్, లేదా ఈ విషయములో ఛైర్ పర్సన్ చే ప్రాధికారమీయబడిన ప్రాధికారములోని ఎవరేని ఇతర సభ్యుడు, లేక ఎవరేని అధికారి సంతకముతో అధిప్రమాణీకరించబడవలెను.

## అధ్యాయము - 4

## ప్రాధికారము యొక్క అధికారములు మరియు కృత్యములు

ప్రాధికార కృత్యములు.

11. (1) 3వ పరిచ్ఛేదము క్రింద కేంద్ర ప్రభుత్వముచే జారీచేయబడిన ఏవేని మార్గదర్శకములకు లోబడి, ప్రాధికారము ఈ క్రింది అధికారములను వినియోగించవలెను మరియు కృత్యములను నిర్వర్తించవలెను, అవేవనగా:-

(ఎ) సముద్ర తీర ప్రాంతములలో నీటి ప్రాణుల పెంపకము కొరకు క్షేత్రములను నిర్మాణముచేయుట మరియు నిర్వహించుట కొరకు వినియమములను చేయుట;

(బి) సముద్ర తీరంలో నీటి ప్రాణుల పెంపకము వలన ఏర్పడు పర్యావరణ ప్రభావము నిశ్చయించు ఉద్దేశముతో సముద్ర తీర నీటి ప్రాణుల పెంపకపు క్షేత్రములను తనిఖీచేయుట;

(సి) సముద్ర తీర నీటి ప్రాణుల పెంపకపు క్షేత్రములను రిజిష్టరుచేయుట;

(డి) కాలుష్యమును కలిగించుచున్న ఏవైన సముద్ర తీర నీటి ప్రాణుల పెంపకపు క్షేత్రాలను వాటి ఆక్రమణదారుల నుండి సంజాయిషీకోరి, వాళ్లు చెప్పినది వినిన తరువాత వాటిని తొలగించుటకు లేక నాశనము చేయుటకు ఉత్తరువులను ఇచ్చుట;

(ఇ) విహితపరచబడునట్టి ఇతర కృత్యములను నిర్వర్తించుట;

(2) ఉపపరిచ్ఛేదము (1) యొక్క ఖండము(డి) క్రింద ఏదేని సముద్రతీర నీటి ప్రాణుల పెంపకపు క్షేత్రమును తొలగించుటకు లేదా నాశనముచేయుటకు, ప్రాధికారము ఉత్తరువులను ఇచ్చినప్పుడు, సదరు క్షేత్రము యొక్క కార్మికులకు, ఆ ప్రాధికారముచే నియమింపబడిన ఏకైక వ్యక్తితో కూడిన ప్రాధికారిచే ఆ కార్మికులు మరియు యాజమాన్యము మధ్య కుదిరినట్టి నష్టపరిహారమును చెల్లించవలెను మరియు అట్టి ప్రాధికారి విహితపరచబడునట్టి ప్రయోజనము నిమిత్తము జిల్లా మెజిస్ట్రేటు యొక్క అట్టి అధికారములను వినియోగించ వచ్చును.

ప్రవేశమునకు అధికారము.

12. ఈ విషయములో చేయబడిన ఏదేని నియమమునకు లోబడి, ఈ విషయములో ప్రాధికారముచే సాధారణముగా లేక ప్రత్యేకముగా ప్రాధికారమొసగబడిన ఎవరేని వ్యక్తి ఈ చట్టపు ఏవేని ప్రయోజనముల నిమిత్తము అట్లు చేయుట అవసరమైన-ప్పుడెల్లను అన్ని తగిన సమయములందు ఏదేని సముద్ర తీర నీటి ప్రాణుల పెంపక భూమిపై, కొలను, సరస్సు లేక నీటిమడుగులో ప్రవేశించ వచ్చును. మరియు ---

(ఎ) ఏదేని తనిఖీ, సర్వే, కొలతలు, విలువ కట్టుట లేదా పరిశీలన జరుపవచ్చును;

(బి) అందులోని ఏదేని కట్టడమును తొలగించవచ్చును లేక నాశనము చేయ వచ్చును; మరియు

(సి) విహితపరచబడునట్టి ఇతర చర్యలను మరియు పనులను చేయవచ్చును.

అయితే అట్టి ఏ వ్యక్తియు అట్టి సముద్ర తీర నీటి ప్రాణుల పెంపకపు భూమి, కొలను, సరస్సు లేక నీటిమడుగు యొక్కఆక్రమణదారుకు తాను అట్లు చేయుటకైన ఉద్దేశమును వ్రాత పూర్వకముగా కనీసము ఇరువది నాలుగు గంటల నోటీసు ఇవ్వకుండా ఏదేని సముద్ర తీరంలోని నీటి ప్రాణుల పెంపకపు భూమి, కొలను, సరస్సు లేక నీటి మడుగులో ప్రవేశించరాదు.

సముద్ర తీర నీటిప్రాణుల పెంపకపు రిజిస్ట్రీకరణ.

13.(1) ఈ పరిచ్ఛేదములో ఇతర విధముగా నిబంధించబడిననే తప్ప, ఏ వ్యక్తి గాని ఉపపరిచ్ఛేదము (9)లో పేర్కొనబడిన సముద్ర తీర ప్రాంతములోని సముద్ర తీర నీటి ప్రాణుల పెంపకము లేక సముద్ర తీర క్రమబద్ధీకరణ మండలములోగల పరంపరానుగత సముద్ర తీర నీటి ప్రాణుల పెంపకపు క్షేత్రములో నీటి ప్రాణుల పెంపకమును కొనసాగించ రాదు లేక కొనసాగించబడరాదు మరియు ఉపపరిచ్ఛేదము (5)క్రింద లేక సందర్భానుసారము ఉపపరిచ్ఛేదము (9)ని అనుసరించుకొని ప్రాధికారములో అతని క్షేత్రమును రిజిష్టరు చేసుకొనిననే తప్ప నియమిత తేదీన సముద్రతీర నీటి ప్రాణుల పెంపకపు ప్రయోజనాల నిమిత్తము దానిని ఉపయోగించరాదు.

(2) ఉప-పరిచ్ఛేదము (1)లో ఏమి ఉన్నప్పటికిని, నియమిత తేదీకి అవ్యవహిత పూర్వము సముద్ర తీర నీటి ప్రాణుల పెంపకములో నిమగ్నమైయున్నవ్యక్తి, ఆ దినము నుండి మూడుమాసముల కాలావధి వరకు అట్టి రిజిష్ట్రీకరణ లేకుండా తన కార్యకలాపము-లను కొనసాగించవచ్చును, మరియు ఒకవేళ సదరు మూడు మాసముల కాలావధిలోపు ఉప-పరిచ్ఛేదము (4)క్రింద రిజిష్ట్రీకరణకొరకు అతను దరఖాస్తు చేసికొనినచో ఆ ప్రాధికారము ఆ దరఖాస్తు పరిష్కరించబడినట్లు అతనికి తెలియజేయునంత వరకు అట్టి కార్యకలాపమును కొనసాగించవచ్చును.

(3) ఉపపరిచ్ఛేదము(5) క్రింద లేక ఉపపరిచ్ఛేదము (9)ని అనుసరించుకొని చేసిన రిజిష్ట్రీకరణ --

(ఎ) ఐదు సంవత్సరముల కాలావధి వరకు మాన్యమైనుండును;

(బి) అదే కాలావధికి ఎప్పటికప్పుడు నవీకరించవచ్చును; మరియు

(సి) అట్టి ప్రరూపములో నుండవలెను మరియు వినియమముల ద్వారా నిర్ధిష్ట-పరచబడునట్టి షరతులకు లోబడి యుండవలెను.

(4) సముద్రతీర నీటి ప్రాణుల పెంపకమును కొనసాగించు ఉద్దేశము కలిగిన వ్యక్తి, తన క్షేత్రము రిజిష్ట్రీకరణ కొరకు దరఖాస్తును ఉప-పరిచ్ఛేదము (5) క్రింద రిజిష్ట్రీకరణ ప్రయోజనముల నిమిత్తము విహితపరచబడునట్టి ప్రరూపములో అట్టి ఫీజును జతపరచి ప్రాధికారమునకు దాఖలు చేయవలెను.

(5) ఉప పరిచ్ఛేదము (4) క్రింద ఒక క్షేత్రము యొక్క రిజిష్ట్రీకరణ కొరకు దరఖాస్తు అందిన మీదట ప్రాధికారము, విహితపరచిన రీతిలో ఆ దరఖాస్తును పర్యాలోచించ వలెను మరియు ఆ దరఖాస్తును పర్యాలోచించిన తరువాత క్షేత్రమును రిజిష్టరు చేయవచ్చును లేదా ఆ దరఖాస్తును తిరస్కరించ వచ్చును:

అయితే ప్రాధికారము అట్టి తిరస్కృతికి గల కారణములను రికార్డు చేయకుండా ఆ దరఖాస్తును తిరస్కరించరాదు.

(6) ప్రాధికారము, ఉపపరిచ్ఛేదము (5) క్రింద క్షేత్రమును రిజిష్టరు చేసిన పిమ్మట, అట్టి రిజిష్ట్రీకరణ కొరకు దరఖాస్తు చేసుకొనినవ్యక్తికి విహితపరచిన ప్రరూపములో రిజిష్ట్రీకరణ ధ్రువపత్రమును జారీచేయవలెను.

(7) నీరు విస్తరించివున్న ప్రాంతము రెండు హెక్టార్ల కన్నా ఎక్కువ కలిగియున్న క్షేత్రము విషయములో, సముద్రతీర నీటి ప్రాణుల పెంపకమునకు సంబంధించిన ఏదేని కార్యకలాపమును ప్రారంభించుటకై రిజిష్ట్రీకరణ కొరకైన ఏ దరఖాస్తును గాని ప్రాధికారము తాను సబబని భావించునట్టి పరిశీలన జరిపిన తరువాత,అట్టి క్షేత్రము రిజిష్ట్రీకరణ సముద్ర

F-13

తీర పర్యావరణకు భంగకరము కాదని సంతృప్తి చెందిననే తప్ప, ఉప-పరిచ్ఛేదము (5) క్రింద పర్యాలోచనకు తీసుకొనరాదు.

(8) ఈ పరిచ్ఛేదములో ఏమి ఉన్నప్పటికిని, --

(ఎ) సముద్రతీర నీటి ప్రాణుల పెంపకము ఏదియు గాని ఎత్తైన సముద్రపు అలలు తాకు రేఖ నుండి రెండు వందల మీటర్ల లోపల కొనసాగించరాదు; మరియు

1986లోని 29వది. (బి) సముద్రతీర నీటి ప్రాణుల పెంపకము మరియు, పర్యావరణ (సంరక్షణ) చట్టము, 1986 క్రింద తత్సయమమున ప్రఖ్యానించబడిన సముద్రతీర క్రమబద్ధీకరణ జోనులోపల ఉన్న వాగులు, నదులు మరియు వెనుకకు వచ్చు సముద్ర జలాలపై కొనసాగించరాదు:

అయితే ఈ ఉపపరిచ్ఛేదములోనున్నదేదియు, నియమిత తేదీన ఇదివరకేయున్న సముద్ర తీర నీటి ప్రాణుల పెంపకపు క్షేత్రము విషయములో మరియు ప్రభుత్వ లేదా ప్రభుత్వముచే ఆర్థిక సహాయము పొందిన ఏదేని పరిశోధనా సంస్థచే నిర్వహించబడుచున్న లేక నిర్వహించబడుటకు ప్రతిపాదించబడిన వాణిజ్యేతర లేక ప్రయోగాత్మక సముద్రతీర నీటి ప్రాణుల పెంపక క్షేత్రములకు వర్తించదు.

అయితే ఇంకనూ, ప్రాధికారము, మొదటి వినాయింపు క్రింద మినహాయింపును నిబంధించు నిమిత్తము సముద్ర తీర నీటి ప్రాణులపెంపకపు క్షేత్రముల ఉనికి మరియు కార్యకలాపాలను ఎప్పటికప్పుడు పునర్విలోకనము చేయవచ్చును మరియు ఈ పరిచ్ఛేదపు నిబంధనలు అట్టి పునర్విలోకనము దృష్ట్యా సముద్రతీర నీటి ప్రాణుల పెంపక క్షేత్రములకు వర్తించవలెను.

<u>విశదీకరణ:</u> ఈ ఉప-పరిచ్ఛేద ప్రయోజనముల నిమిత్తము "ఎత్తైన అలలు తాకుచున్న రేఖ" అనగా సముద్రమునకు పోటు వచ్చినప్పుడు అతి ఎత్తైన నీటి మట్టము భూమిపై ఎంతవరకూ తాకునో ఆ రేఖ అని అర్థము.

(9) ఈ పరిచ్ఛేదములో ఏమి ఉన్నప్పటికిని, పర్యావరణ మరియు అడవులు (పర్యావరణ, అడవులు మరియు వన్యప్రాణుల విభాగము) మంత్రిత్వ శాఖలోని భారత ప్రభుత్వము ఇచ్చిన 1991లోని ఫిబ్రవరి 19 తేదీ గల నెం.ఎస్.ఓ.114(ఈ)లోని అధిసూచన ద్వారా, ప్రఖ్యానించబడిన సముద్రతీర క్రమబద్ధీకరణ మండలము లోపల ఉంటూ మరియు నియమిత తేదీన సముద్రతీర నీటి ప్రాణులపెంపక ప్రయోజనాల కొరకు ఉపయోగించని ఏదేని పరంపరానుగత సముద్రతీర నీటి ప్రాణుల పెంపక క్షేత్రమును అట్టి స్వామితత్వమును ఋజువుచేయు దస్తావేజును, అట్టి క్షేత్రము యొక్క సొంతదారు అయిన వ్యక్తిచే ప్రాధికారము సమీక్షమున సమర్పించుట ద్వారా ఉప-పరిచ్ఛేదము(5) క్రింద రిజిష్టరు చేయబడవలెను,

అట్లు జరగని యెడల అట్టి క్షేత్రమును ఉప-పరిచ్ఛేదము (5) క్రింద రిజిష్టరు చేయరాదు మరియు అట్టి రిజిష్ట్రీకరణ తరువాత అట్టి వ్యక్తి సముద్రతీర నీటి ప్రాణుల పెంపక ప్రయోజన నిమిత్తము ఒక సంవత్సరములోపల అట్టి క్షేత్రము ఉపయోగించనియెడల, ఆ రిజిష్ట్రీకరణను ప్రాధికారము రద్దుచేయవలెను.

(10) ఉపపరిచ్ఛేదము (5) క్రింద లేక ఉపపరిచ్ఛేదము (9)ని అనుసరించుకొని రిజిష్టరు చేయబడిన క్షేత్రమును నవీకరించదలచుచున్న ఒక వ్యక్తి, విహిత ప్రరూపములోని దరఖాస్తును మరియు విహితఫీజును జతపరిచి అట్టి రిజిష్ట్రీకరణ ముగియుటకు పూర్వము రెండుమాసములలోపు ప్రాధికారమునకు దాఖలు చేసుకొనవచ్చును మరియు సదరు ప్రాధికారము అట్టి దరఖాస్తు తనకు అందిన మీదట, ఆ రిజిష్ట్రీకరణను నవీకరించవచ్చును మరియు ఇందుకుగానూ ఉప-పరిచ్ఛేదము(6) క్రింద జారీచేసినట్టి ప్రరూపములో రిజిష్ట్రీకరణ ధ్రువపత్రము పై నమోదు చేసి, తన ముద్రవేసి ఇవ్వవలెను.

(11) ప్రాధికారము, అట్టి రిజిష్ట్రీకరణ చేయబడిన వ్యక్తి సముద్రతీర నీటి ప్రాణుల పెంపక ప్రయోజనముల కొరకు అట్టి క్షేత్రమును వినియోగిం చుటలో విఫలుడైనచో లేదా ఈ చట్టము లేదా దాని క్రింద చేయబడిన నియమ ములు లేక వినియమముల యొక్క ఏవేని నిబంధనలు లేక 11వపరిచ్ఛేదమును అనుసరించుకొని ప్రాధికారముచే చేయబడిన ఏదేని ఆదేశము లేక ఉత్తరువును తగిన కారణములు లేకుండా ఉల్లంఘించినట్లు రూఢిగా విశ్వసించినచో ఉప-పరిచ్ఛేదము (10)క్రింద క్షేత్ర రిజిష్ట్రీకరణను నవీకరించుటకు తిరస్కరించ వచ్చును.

అయితే, అట్లు ఆకర్షించబడుటకు అట్టివ్యక్తికి అవకాశమునీయకుండా రిజిష్ట్రీకరణ నవీకరించుటను తిరస్కరించరాదు.

<u>విశదీకరణ-1</u> : ఈ పరిచ్ఛేదపు ప్రయోజనముల నిమిత్తము "నియమిత దినము" అనగా ప్రాధికారము స్థాపించబడిన దినముఅని అర్థము.

<u>విశదీకరణ-2</u> : సందేహముల నివృత్తి కొరకు ఉపపరిచ్ఛేదములు (10) మరియు (11) లో వాడబడిన "రిజిష్ట్రీకరణను నవీకరించుటకు" అను పదబంధములో రిజిష్ట్రీకరణను ఇంకనూనవీకరించుట అనే పదబంధము చేరివున్నట్లు అన్వయించు కోవలెనని, ఇందుమూలంగా ప్రఖ్యానించడమైనది.

రిజిష్ట్రీకరణ లేకుండా సముద్ర తీర నీటిప్రాణుల పెంపకమును కొనసాగించి నందుకు శిక్ష.

14. ఎవరేని వ్యక్తి, 13వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1)ను ఉల్లంఘించి లేక ఉల్లంఘింపచేయుట ద్వారా నీటి ప్రాణుల పెంపకము లేక పరంపరానుగత సముద్రతీర నీటి ప్రాణులపెంపకమును కొనసాగించుచున్నచో లేక సముద్రతీర నీటి ప్రాణులపెంపకము లేక పరంపరానుగత సముద్రతీర నీటి ప్రాణులపెంపకమును కొనసాగింపజేయుచున్నచో, అతడు మూడు సంవత్సరములదాకా ఉండగల కాలావధికి కారావాసముతోను లేదా ఒక లక్ష రూపాయల దాకా ఉండగల జరిమానాతోను లేక రెండింటితోను శిక్షింపబడ వలెను.

అపరాధముల సంజ్ఞానము.

15. ఏ న్యాయస్థానముగాని, ఈ విషయములో ప్రాధికారముచే, ప్రాధికార మొసగబడిన అధికారిచే, వ్రాతపూర్వకముగా దాఖలు చేయబడిన ఫిర్యాదు లేకుండా 14వ పరిచ్ఛేదము క్రింద అపరాధములుసంజ్ఞానము చేయరాదు.

## అధ్యాయము - 5

## ఆర్థిక, లెక్కలు మరియు ఆడిటు.

ప్రాధికారమునకు చెల్లింపు.

16. కేంద్రప్రభుత్వము, ఈ విషయములో శాసనము ద్వారా పార్లమెంటుచే తగిన విధముగా వినియోజనము చేసిన తరువాత, ఈ చట్టము క్రింద ప్రాధికారము యొక్క కృత్యముల నిర్వర్తన కొరకు అవసరమని భావించనట్టి మొత్తములను ప్రతి ఆర్థిక సంవత్సరములో ప్రాధికారమునకు చెల్లించవచ్చును.

ప్రాధికారము యొక్క నిధి.

17.(1) ప్రాధికారము స్వంతముగా ఒక నిధిని కలిగియుండవలెను మరియు ఆ నిధికి కేంద్రప్రభుత్వముచే ఆ ప్రాధికారమునకు ఆయాసమయములందు చెల్లించబడు మొత్తములన్నింటిని మరియు (ఏదేని రాజ్య ప్రభుత్వము లేదా ఏదేని ఇతర ప్రాధికారము లేదా వ్యక్తిచే ప్రాధికారమునకు అందజేయబడు ఏదేని మొత్తముతో సహా) ప్రాధికారము యొక్క అన్ని రాబడులను జమచేయవలెను మరియు ప్రాధికారముచేయు అన్ని చెల్లింపులు, ఆ నిధి నుండే చెల్లింపు చేయవలెను.

(2) నిధికి చెందిన అన్ని పైకములను కేంద్రప్రభుత్వము యొక్క ఆమోదమునకు లోబడి ప్రాధికారము నిర్ణయించునట్టి రీతిలో అట్టి బ్యాంకులలో జమచేయవలెను లేదా పెట్టుబడి పెట్టవలెను.

(3) ప్రాధికారము, ఈ చట్టము క్రింద తన కృత్యములను నిర్వర్తించుట కొరకు తాను సబబని భావించునట్టి మొత్తములను వ్యయము చేయవచ్చును మరియు అట్టి మొత్తములను ప్రాధికార నిధి నుండి చెల్లించదగు వ్యయముగా భావించవలెను.

బడ్జెటు.

18. ప్రాధికారము, విహితపరచబడునట్టి ప్రరూపములో మరియు ప్రతి సంవత్సరము అట్టిసమయములో రాబోవు తదుపరి ఆర్థిక సంవత్సర విషయములో ఆదాయము మరియు వ్యయముల అంచనాలను చూపుతూ బడ్జెటును తయారుచేయవలెను మరియు దాని ప్రతులను కేంద్రప్రభుత్వమునకు పంపవలెను.

వార్షిక నివేదిక.

19. ప్రాధికారము, ప్రతి క్యాలెండరు సంవత్సరములో ఒకసారి గత సంవత్సరములో తనకార్యకలాపముల వాస్తవమైన మరియు పూర్తి లెక్కలను తెలియజేయు వార్షికనివేదికనొక దానిని విహితపరచబడునట్టి ప్రరూపములో మరియు అట్టి సమయములో తయారుచేయ వలెను మరియు దానియొక్క ప్రతులను కేంద్రప్రభుత్వమునకు పంపవలెను మరియు

కేంద్రప్రభుత్వము పార్లమెంటుయొక్క ఉభయసదనముల సమక్షమున దానిని ఉంచునట్లు చూడవలెను.

లెక్కలు మరియు ఆడిటు.

20.(1) ప్రాధికారము, తన లెక్కలకు సంబంధించి, భారత కంప్ట్రోలరు మరియు ఆడిటరు జనరలుతో సంప్రదించి, విహితపరచబడునట్టి ప్రరూపములోనూ మరియు అట్టి రీతిలోనూ అట్టిలెక్కల పుస్తకాలను మరియు ఇతర పుస్తకాలను నిర్వహించబడునట్లు చూడవలెను.

(2) ప్రాధికారము, తన వార్షిక లెక్కలను ముగించిన పిమ్మట, వెంటనే భారత కంప్ట్రోలరు మరియు ఆడిటరు జనరలు సంప్రదింపుతో కేంద్ర ప్రభుత్వము నిర్ధారణ చేయునట్టి ప్రరూపములో లెక్కల వివరణను తయారుచేసి, అట్టి తేదీకి భారత కంప్ట్రోలరు మరియు ఆడిటరు జనరల్‌కు పంపవలెను.

(3) ప్రాధికారము లెక్కలను తాను సబబని భావించునట్టి సమయములోను మరియు అట్టి రీతిలోను భారత కాంప్ట్రోలరు మరియు ఆడిటరు జనరలు ఆడిటు చేయవలెను.

(4) భారత కంప్ట్రోలరు మరియు ఆడిటరు జనరలు లేదా ఈ విషయములో అతనిచే నియమించబడిన ఎవరేని వ్యక్తిచే ధ్రువీకరింపబడినట్లు ప్రాధికారము లెక్కలను దాని యొక్క ఆడిటు రిపోర్టుతోపాటు కేంద్ర ప్రభుత్వమునకు ప్రతి సంవత్సరము పంపవలెను మరియు ఆ ప్రభుత్వము దానిని పార్లమెంటు ఉభయ సదనముల సమక్షమును ఉంచునట్లు చూడవలెను.

## అధ్యాయము-6

## వివిధములు

ప్రాధికారము యొక్క చైర్-పర్సన్ మరియు ఇతర సభ్యులు, అధికారులు మరియు ఇతర ఉద్యోగులు మొదలగువారు పబ్లికు సేవకులుగా ఉండుట. 1860లోని 45వది

21. ప్రాధికారము చైర్ పర్సన్, ఇతర సభ్యులు మరియు అధికారులు మరియు ఇతర ఉద్యోగులు మరియు ప్రాధికారముచే నియమించబడిన ప్రాధికారి భారత శిక్షాస్మృతి యొక్క 21వ పరిచ్ఛేదము యొక్క అర్థము లోపల పబ్లికుసేవకులుగా భావించబడుదురు.

సద్భావముతో తీసుకొన్న చర్యకు రక్షణ.

22. ఈ చట్టము ద్వారా లేక దానిక్రింద చేసిన ఏదేని నియమము, వినియమము లేదా ఉత్తరువును అనుసరించుకొని సద్భావముతో చేసిన లేక చేయుటకు ఉద్దేశించిన దేనికైనను కేంద్రప్రభుత్వము లేక ప్రాధికారి లేక చైర్మన్ లేక ప్రాధికారము యొక్క ఇతర

సభ్యులు లేక ప్రాధికారముచే నియమించబడిన ప్రాధికారి లేక ప్రాధికారముచే ప్రాధికార మొసగబడిన ఎవరేని వ్యక్తి లేక ఛైర్-పర్సన్ చే ప్రాధికారమొసగబడిన ఎవరేనిఅధికారిపై ఎట్టి దావా, అభియోగము లేక ఇతర శాసనిక చర్య ఉండదు.

ఇబ్బందులను తొలగించుటకు అధికారము.

23.(1) ఈ చట్టము యొక్క నిబంధనలను అమలుపరచుటలో ఏదేని ఇబ్బంది ఏర్పడినచో కేంద్రప్రభుత్వము, అధికారిక గజెటులో ప్రచురించబడిన, ఉత్తరువు ద్వారా, ఇబ్బందులను తొలగించుటకు ఈ చట్టపు నిబంధనలకు అసంగతము కాకుండ తనకు అవసరమని లేక ఉపయుక్తమని తోచునట్టి, నిబంధనలను చేయవచ్చును.

అయితే, అట్టి ఉత్తరువు ఏదియు ఈ చట్టపు ప్రారంభపు తేదీ నుండి రెండు సంవత్సరముల కాలావధి ముగిసిన పిమ్మట చేయరాదు.

(2) ఈ పరిచ్ఛేదము క్రింద చేసిన ప్రతి ఉత్తరువును, దానిని చేసిన వెంటనే పార్లమెంటు యొక్క ప్రతిసదనము సమక్షమునందు ఉంచవలెను.

నియమములు చేయుటకు కేంద్ర ప్రభుత్వమునకు అధికారము.

24.(1) కేంద్ర ప్రభుత్వము, అధికారిక గజెటులో అధిసూచన ద్వారా, ఈ చట్టపు నిబంధలను నెరవేర్చుటకు నియమములు చేయవచ్చును.

(2) ప్రత్యేకించి మరియు పైన పేర్కొన్న అధికారముల సాధారణతకు భంగము కలుగకుండా ఈ క్రింది విషయములకు సంబంధించి అన్ని లేక ఏవేని అట్టి నియమములను చేయవచ్చును, అవేవనగా:-

(ఎ) 3వ పరిచ్ఛేదము క్రింద మార్గదర్శకములు;

(బి) 4వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (5) క్రింద సభ్యులకు చెల్లించదగు జీతములు మరియు భత్యములు మరియు సేవ యొక్క ఇతర షరతులు మరియు నిబంధనలు;

(సి) 11వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (1) యొక్క ఖండము (ఇ) క్రింది ప్రాధికారము యొక్క ఇతర కృత్యములు;

(డి) 11వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (2)క్రింద ప్రాధికారముచే వినియోగించబడు జిల్లా మెజిస్ట్రేటు యొక్క అధికారములు;

(ఇ) 12వ పరిచ్ఛేదములో పేర్కొనబడిన ఎవరేని వ్యక్తి ఏ నియమములకు లోబడి, ఆ పరిచ్ఛేదము క్రింద ఏదేని సముద్రతీర నీటి ప్రాణుల పెంపకపు భూమి, సరస్సు, నీటిగుంట లేక మడుగులో ప్రవేశించ వచ్చును.

(ఎఫ్) 12వ పరిచ్ఛేదపు ఖండము (సి) క్రింది ఇతర చర్యలు లేక పనులు;

(జి) 13వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (4)క్రింద దరఖాస్తు యొక్క ప్రరూపము మరియు దానికి జతపర్చబడదగు ఫీజు;

(హెచ్) 13వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (5)క్రింద దరఖాస్తును పర్యాలోచించు రీతి;

(ఐ) 13 వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (6) క్రింద రిజిష్ట్రీకరణ ధృవపత్రము యొక్క ప్రరూపము;

(జె) 13వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (10) క్రింద దరఖాస్తు యొక్క ప్రరూపము మరియు దానికి జతపర్చబడదగు ఫీజు;

(కె) 18వ పరిచ్ఛేదము క్రింద బడ్జెటు తయారుచేయు ప్రరూపము మరియు సమయము;

(ఎల్) 19వ పరిచ్ఛేదము క్రింద వార్షికనివేదికను తయారుచేయుప్రరూపము మరియు సమయము;

(ఎమ్) 20వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము-(1)క్రింద ప్రాధికారము యొక్క లెక్కలకు సంబంధించి నిర్వహించబడు లెక్కల పుస్తకాలు మరియు ఇతర పుస్తకాలు, మరియు అట్టి లెక్కల పుస్తకాల మరియు ఇతర పుస్తకాల ప్రరూపము మరియు నిర్వహించు రీతి;

(ఎన్) అవసరమగు లేక విహితపరచబడు ఏదేని ఇతర విషయము.

వినియమములు చేయుటకు ప్రాధికారమునకు అధికారము.

25.(1) ప్రాధికారము, అధికార రాజపత్రములో అధిసూచన ద్వారా, ఈ చట్టపు ప్రయోజనాలను నెరవేర్చుట కొరకు ఈచట్టపు నిబంధనలకు మరియు దాని క్రింద చేసిన నియమములకు అసంగతము కానట్టి వినియమములను చేయ వచ్చును.

(2) ప్రత్యేకించి మరియు పైన పేర్కొనబడిన అధికారముల సాధారణతకు భంగము కలుగకుండ అట్టి వినియమములు, ఈక్రింది అన్ని లేక ఏవేని విషయముల కొరకు నిబంధించవచ్చును, అవేవనగా:-

(ఎ) 7వ పరిచ్ఛేదము యొక్క ఉపపరిచ్ఛేదము (1) క్రింద ప్రాధికారము యొక్క సమావేశముల సమయము మరియు స్థలములు మరియు తన సమావేశ-ములలో వ్యవహారములకు సంబంధించి పాటించవలసిన (దాని కోరముతో సహా) ప్రక్రియ యొక్క నియమములు;

(బి) 9వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (1) క్రింద అధికారుల మరియు ఇతర ఉద్యోగుల నియామకపు షరతులు మరియు నిబంధనలు;

(సి) 9వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (2) క్రింద సలహాదారు లేక సంప్రతింపు దారు యొక్క నియామకపు షరతులు మరియు నిబంధనలు;

(డి) 11వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1) యొక్క ఖండము (ఎ) క్రింది సముద్ర తీర ప్రాంతముల లోపుగల సముద్రతీర నీటి ప్రాణుల పెంపక క్షేత్రముల నిర్మాణము మరియు నిర్వహణ;

(ఇ) 13వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (3) యొక్క ఖండము (సి) క్రింది ప్రరూపము మరియు రిజిష్ట్రీకరణకు షరతులు;

(ఎఫ్) సాధారణముగా సముద్ర తీర నీటి ప్రాణుల పెంపకము యొక్క ఉత్తమ క్రమబద్ధీకరణ.

పార్లమెంటు సమక్షమునందు నియమములు మరియు వినియమములు ఉంచుట.

26. ఈ చట్టము క్రింద చేసిన ప్రతి నియమమును మరియు ప్రతి వినియమమును అవి చేయబడిన పిమ్మట వీలైనంత త్వరితముగా, పార్లమెంటు అధివేశనములోనున్న సమయమున మొత్తము ముప్పది దినముల కాలావధిపాటు దాని ప్రతియొక సదనము సమక్షమున ఉంచవలెను. అది ఒకే అధివేశనములోగాని లేక అంతకు మించిన వెనువెంటనే వచ్చు అధివేశనములలోగాని చేరియుండవచ్చును. మరియు పైనచెప్పబడిన అధివేశనము-నకు లేక వరుసగా వచ్చు అధివేశనమునకు వెనువెంటనే వచ్చు అధివేశనము ముగియుటకు పూర్వమే ఆ అధివేశనములో ఏదేని మార్పుచేయుటకు లేక ఆ నియమము లేక వినియమము చేయరాదని ఉభయసదనములు అంగీకరించినచో, అటుపిమ్మట ఆ నియమము లేక వినియమము అట్లు మార్పుచేయబడిన ప్రరూపములో మాత్రమే ప్రభావము కలిగియుండును లేక సందర్భానుసారముగా ప్రభావరహితమై యుండును: అయినప్పటికినీ, ఏదేని అట్టి మార్పుగాని, రద్దు గాని అంతకు పూర్వము ఆ నియమము లేక వినియమము క్రిందచేసిన దేని శాసనమాన్యతకైనను భంగము కలిగించదు.

శాసనమాన్యత. 1986లోని 29వది.

27.(1) పర్యావరణ (సంరక్షణ) చట్టము, 1986లోని 3వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛే-దము (2) యొక్క ఖండము (వి) లేక పర్యావరణ (సంరక్షణ) నియమములు, 1986లోని 5వ నియమపు ఉపనియమము (3) యొక్కఖండము (డి)లలో ఏమి ఉన్నప్పటికిని, (ఇందు ఇటు పిమ్మట సదరు అధిసూచనగా ఈ పరిచ్ఛేదములో పేర్కొనబడు) 1991లోని ఫిబ్రవరి 19వ తేదీగల పర్యావరణ మరియు అడవుల మంత్రిత్వశాఖ (పర్యావరణ, అడవులు మరియు వన్యప్రాణుల విభాగము) నెం.ఎస్.ఒ.114 (ఈ) భారతప్రభుత్వము యొక్క అధిసూచనలోని 2వపేరాగ్రాఫులో ఉపపేరాగ్రాఫు (xiii) తరువాత ఈక్రింది ఉప పేరాగ్రాఫును చొప్పించవలెను మరియు దీనిని ఎల్లప్పుడు 1991 లోని ఫిబ్రవరి 19వ తేది నుండి చొప్పించినట్లుగా భావించవలెను, అదేదనగా:-

"(xiv) ఈపేరాగ్రాఫులో నున్నదేదియు సముద్రతీర నీటి ప్రాణుల పెంపకమునకు వర్తించదు."

(2) సదరు అధిసూచన, అన్ని ప్రధాన సమయములందు ఈపరిచ్ఛేదము యొక్క పైన పేర్కొనబడిన నిబంధనలు అమలులో ఉన్నట్లుగా అన్ని ప్రయోజనముల నిమిత్తము అమలు కలిగి ఉండవలెనని ఎల్లపుడు భావించబడ వలెను. మరియు తదనుసారముగా ఏదేని న్యాయస్థానము, ట్రిబ్యునలు లేక ఇతర ప్రాధికారి యొక్క ఏదేని తీర్పు, డిక్రీ లేక ఉత్తరువులోఏమి ఉన్నప్పటికినీ ఏసముద్ర తీర నీటిప్రాణుల పెంపకమును కొనసాగించినను లేక చేపట్టినను లేక కొనసాగించునట్లు లేక చేపట్టునట్లు తాత్పర్యమగు సదరు అధిసూచనను ఉల్లంఘించినట్లు భావించబడరాదు. మరియు శాసనమునసరించి అన్ని ప్రధాన సమయములందు పైన పేర్కొనబడిన ఈ పరిచ్ఛేదపు నిబంధనలు అమలు

లోనున్నట్లుగా అన్ని ప్రయోజనముల నిమిత్తము అమలు కలిగిఉండునట్లు భావించవలెను మరియు ఎల్లపుడు అమలులోనుండును. మరియు పైన పేర్కొనబడి దానిలో ఏమి ఉన్నప్పటికిని మరియు పైనపేర్కొనబడిన నిబంధనల సాధారణతకు భంగము కలుగకుండ, అన్ని ప్రధాన సమయములందు పైన పేర్కొనబడిన ఈ పరిచ్ఛేదపు నిబంధనలు అమలునందున్నచో, సముద్రతీర నీటి ప్రాణుల పెంపకక్షేత్రము తొలగించబడుటకు, మూసివేయబడుటకు లేక నాశనము చేయబడుటకు అట్లు కోరని యెడల ఏదేని సముద్రతీర నీటి ప్రాణులపెంపక క్షేత్రము యొక్క కార్యకలాపముల తొలగింపు లేక మూసివేత లేదా దాని క్రింద ఏదేని నిర్మాణమునకు సంబంధించిన ఏదేని నాశనమును అదేశించు ఏదేని న్యాయస్థానపు డిక్రీ లేక ఉత్తరువు ద్వారా ఇచ్చిన ఏదేని అనుదేశమును అమలుపరచుట కొరకు ఏదేని న్యాయస్థానములో, ఏదేని దావా లేక ఇతర ప్రొసీడింగును నిర్వహించరాదు లేక కొనసాగించరాదు.

F-15